# కారల్ మార్క్స్ (1818-1883)

## (KARL MARX 1818-1883)

# శాస్త్రీయ సామ్యవాదం

### B.A. Second Year - 4th Semester


**Maheswara Reddy Suravaram,**

**M.A., B.Ed., SET.,**

**Lecturer in Political Science**

**Govt. Degree College**

**Srisailam Project**

**Kurnool Dist.518102**



కారల్ మార్క్స్ ఆధునిక కమ్యూనిజాన్ని లేదా శాస్త్రీయ సామ్యవాదాన్ని ప్రతిపాదించాడు. శాస్త్రీయ సామ్యవాదానికి కారల్ మార్క్స్ పితామహుడు. శాస్త్రీయ సామ్యవాదంలో చారిత్రక భౌతిక వాదం, మిగులు విలువ సిద్ధాంతము, వర్గపోరాటము, శ్రామిక నియంతృత్వము, వర్గరహిత సమాజము మొదలగునవి ముఖ్యాంశాలు.

**జీవిత విశేషాలు :**

కారల్ హేన్రిక్ మార్క్స్ 1818 మే 5న జర్మనిలోని ట్రయార్ (రైన్‌లాండ్) లో జన్మించాడు. బాన్, బెర్లిన్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించాడు. **"The difference between the Democirtean and Epicurean Philosophics of Nature"**అనే అంశంతో డాక్టరేట్‌ను పూర్తిచేశాడు. 1843 లో తన బాల్యస్నేహితురాలు జెన్నీవాన్ వెస్ట్రావులెస్ ను వివాహమాడాడు. 1848 లో ఏంగెల్స్‌తో కలిసి కమ్యూనిస్టు లీగ్‌ను స్థాపించాడు. 1848 లో మార్క్స్ దేశ బహిష్కరణకు గురయ్యాడు. తరువాత లండన్ నగరంకు వెళ్ళి తన తాత్విక చింతనను కొనసాగించాడు. 1883 మార్చి 14న లండన్ నగరంలో మరణించాడు.

## రచనలు

1. దాస్ క్యాపిటల్ **(Das Capital)**
2. ది పావర్టి ఆఫ్ ఫిలాసఫి **(The Poverty of Philosophy)**
3. ఎ క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమి **(A Critique of Political Economy)**
4. ది కమ్యూనిస్టు మ్యానిఫెస్టొ **(The Communist Manifesto)**
5. పవిత్ర కుటుంబం **(The Holy Family)**
6. ది సివిల్ వార్ ఇన్ ఫ్రాన్స్ **(The Civil War in France)**

## హెగెల్ ప్రభావము :

హెగెల్ రచనలు మార్క్స్ పై ఎక్కువ ప్రభావం చూపినాయి. హెగెల్ తత్వవిచారంలో ముఖ్యమైన వాదము **(Thesis)** ప్రతివాదము **(Anti Thesis)** సమన్వయాలు ఇతనిని ఎక్కువగా ఆకర్షించాయి.

# మార్క్సు తాత్విక సిద్ధాంతాలు :- (ప్రధాన సూత్రాలు)

**1.చారిత్రక భౌతిక వాదం :**

హెగెల్ గతి తార్కిక వాదంచే ప్రబావితుడై భౌతిక వాదాన్ని వివరించాడు. చరిత్రను అర్ధం చేసుకొనడానికి భౌతిక పరిస్థితుల పరిశీలన అవసరమని మార్క్స్ భావించాడు. మానవ గతిని నిర్ణయించేది ఆర్థిక పరిస్థితులే కాని రాజకీయ, మత పరిస్థితులు కావు. చరిత్రలో సంభవించిన మార్పులన్నింటికి భౌతిక పరిస్థితులే కారణమని మార్క్స్ భావించాడు.

**2.మిగులు విలువ సిద్ధాంతము (The Theory of Surplus Value) :**

మార్క్స్ అభిప్రాయంలో ఉత్పత్తికి ప్రధాన సాధనము కార్మికుల శ్రమ మాత్రమే. కార్మికుని శ్రమయే వస్తువు విలువను నిర్ణయిస్తుంది. వస్తువు వినిమయ విలువకు కార్మికులకిచ్చే కూలికి మధ్య వ్యత్యాసమే **"మిగులు విలువ"**. ఇది శ్రామికుల శ్రమ ఫలితము. దీనిని పెట్టుబడిదారులు దోచుకుంటున్నారని కారల్ మార్క్స్ వాదన.

**3. వర్గ పోరాటము (Class War) :**

మానవ సమాజమెప్పుడూ రెండు వర్గాలుగా చీలి నిరంతరము పోరాటానికి లోనై ఉంటుంది. ప్రపంచ చరిత్ర అంతయు ధనిక, పేద వర్గాల మధ్య జరిగే సంఘర్షణలతో నిండి ఉన్నది. ఈ సంఘర్షణనే వర్గ పోరాటమని మార్క్స్ అభివర్ణించాడు.

**4. శ్రామిక నియంతృత్వం :**

కమ్యూనిస్టు సమాజ స్థాపనకు శ్రామిక నియంతృత్వం అవసరము. సమాజంలో ధనిక వర్గము సంఖ్య తక్కువ, శ్రామికుల సంఖ్య ఎక్కువ. వీరి మధ్య వర్గపోరాటంలో పెట్టుబడిదారీ వర్గాల నుండి రాజ్యాధికారాన్ని శ్రామిక వర్గం చేజిక్కించుకొని శ్రామిక నియంతృత్వాన్ని స్థాపించుకుంటారు. సామ్యవాద సమాజ స్థాపనకు కార్మికులు పూనుకొంటారు.

**5. వర్గరహిత సమాజ స్థాపన :**

వర్గరహిత సమాజం ఏవిధంగా రూపొందుతుందో మార్క్స్ వివరించాడు. మొదటి దశలో ఉత్పత్తి సాధనాలన్నింటిని సమాజపరం చేస్తాడు. రెండవ దశలో ప్రతి వ్యక్తికి సామర్ధ్యాన్ని బట్టి పనిని నిర్ణయించడం, తగిన ప్రతిఫలమివ్వడం వలన కార్మికులు అధికోత్పత్తిని సాదిస్తారు కాలక్రమేణ వర్గరహిత సమాజం ఏర్పడుతుంది.

**విమర్శ :**

1. ప్రపంచ చరిత్రయంతయు వర్గపోరాటాలలో నిండియున్నది. చరిత్రలో జరిగిన యుద్దాలకు వర్గపోరాటం మాత్రమే కారణం కాదు. సామ్రాజ్య కాంక్ష, స్వాతంత్ర్య ఆశయం, మత వ్యాప్తి మొదలగునవి.
2. శ్రమ ఒక్కటే వస్తువిలువను నిర్ణయించదు.
3. మిగులు విలువను యజమాని ఒక్కడే అనుభవిస్తూ ఉన్నాడని మార్క్స్ ఆరోపించాడు. ఇది సమంజసంగాలేదు.
4. మార్క్స్ ప్రతిపాదించిన వర్గరహిత సమాజము ఇంతవరకు ఎక్కడా ఏర్పడలేదు.

**ముగింపు :**

కారల్ మార్క్స్ ఆధునిక ప్రపంచ రాజకీయ స్వరూపాన్ని మార్చి నూతన యుగానికి నాంది పలికాడు. ప్రపంచంలోని కోట్లాది మంది కార్మికులకు ఆరాధ్యదైవమయ్యాడు.

ధన్యవాదములతో........

సురవరం మహేశ్వరరెడ్డి